జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా
పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 173 | హైదరాబాద్, ఏప్రిల్ 15 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# దళితబంధుకు వేళాయే..

## రంగారెడ్డి జిల్లాలో పంపిణీకి అంతా రెడీ

ఉమ్మడిరంగారెడ్డి, : అన్ని రంగాల్లో వెనకబడిపోయిన దళితులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన దళితబందు కార్యక్రమం ప్రారంభానికి ముహూర్తం నిర్ణయించారు. రంగారెడ్డి జిల్లాలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాట్లు పూర్తి చేసింది. సరూర్ నగర్ పరిధిలోని విఎంహెూంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. మంత్రి సబితారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పంపిణీ చేయనున్నారు. కలెక్టర్ అమోయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనమిది నియోజకవర్గాల పరిధిలో 697మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇందులో తొలి విడలో 50మందికి పంపిణీ చేయనున్నార్ను. రూ. 70కోట్లకుగాను ఇప్పటివరకు కేవలం రూ. 35కోట్లు మాత్రమే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. నెలాఖరు వరకు మిగతా నిధులు వస్తాయనే నమ్మకంతో అధికారులు ఉన్నారు..దళితబంధు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్ దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల, శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్, షాద్‌నగర్, కల్వకుర్తి, ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలున్నాయి. ఇందులో 697మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరందరికీ రూ. 10లక్షల చొప్పున పంపిణీ చేయనున్నారు. తొలి విడతలో నియోజకవర్గంలో వందమంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. మండలానికి 20 మంది లోపే లబ్ధిదారులను ఎంపిక చేశారు. రెండో విడత మరింత మందిని ఎంపిక చేయనున్నారు.





# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన స్నేహా గ్రూప్....

**బహుజన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్..? ప్రశ్న మాది లక్ష మీది"కి వెల్లువలా వచ్చిన బహుజన నాయకులు**

**మెదటి విడత పూర్తి చేసుకున్న ఈ కార్యక్రమాన్ని ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో జరపడానికి సిద్ధమైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :రాజ్యాంగ నిర్మాత, భావి భారత సిద్ధాంతకర్త,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలను స్నేహా గ్రూప్ ఘనంగా నిర్వహించారు. మొదట స్నేహా గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS vrs నేతృత్వంలో ట్యాంక్ బండ్ పై గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ(అంబేద్కర్ టివి) ఛానల్ లో ప్రారంభమైన వినూత్న బహుజన కార్యక్రమం "మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ప్రశ్న మాది లక్ష మీది" లో నాలుగవ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం చైర్మన్ ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో జరిగగా కార్యక్రమంలో వ్యాఖ్యాతలుగా నేరేళ్ల కోటేశ్వరరావు,ప్రొఫెసర్ శ్యామ్ సుందర్,గంగయ్య,గుంజి నరసింహ రావు పాల్గొన్నారు. స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS vrs తో సహా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చీఫ్ సెక్రటరీ గా పనిచేసి రిటైరైన కాకి మాధవ రావు,బహుజన సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న (మిగతా 2లో..)

# భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి కేసీఆర్ నివాళులు



హైదరాబాద్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను ప్రగతి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశర్వర్ రెడ్డి, నవీన్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల శ్రవణ్ కుమార్ రెడ్డి, సీఎంవో అధికారులు, పీఆర్వోలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యుత్ కోతలు షురూ..!



హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ కోతలు మొదలయ్యాయి. డిమాండ్‌కు సరిపడా సప్లై లేకపోవడంతో త్రీఫెజ్ సరఫరాల్లో ప్రభుత్వం కోతలు విధించనుంది. విద్యుత్ వినియోగం పెరగడం, సరిపోయేంత కరెంట్ నిల్వలు లేకపోవడం , కొనుగోలు సమస్య ఉండటంతో వ్యవసాయానికి త్రీఫెజ్ సరఫరాలో కోతలు విధించాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ఒక్కో జిల్లాల్లో ఒక్కో వేళల్లో విద్యుత్ సరఫరా చేయనున్నారు. యాసంగి పంటలు కోతకు సమయంలో పగటి పూట ఏడు గంటలు మాత్రమే విద్యుత్ ఇవ్వనుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

భారత రాజ్యాంగ రూపకర్త... మానవతామూర్తి... అసమాన ప్రతిభాశాలి...
భారతరత్న
డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి
131వ జయంతి ఉత్సవాలు



భారత రాజ్యాంగ రూపశిల్పి, సమతామూర్తి, మానవతా స్ఫూర్తి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి.. భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకై పునరంకితమవుతూ తెలంగాణ ప్రభుత్వం ఆ దార్శనికుని 131వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తోంది.
అణగారిన వర్గాల అభ్యున్నతే పరమావధిగా, దళితుల సాధికారతే లక్ష్యంగా గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు దేశంలో ఎక్కడాలేని విధంగా దళితబంధు పథకం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు.
అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ద్వారా తెలంగాణ ప్రభుత్వం దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు 20 లక్షల రూపాయల స్కాలర్‌షిప్ అందిస్తోంది.
టి ప్రైడ్ ద్వారా ఔత్సాహిక దళిత పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తోంది.
డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడి, ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.

దళితబంధు:
- డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా దళితులకు ప్రయోజనం చేకూర్చే వినూత్న పథకం దళితబంధు.
- ఈ పథకం క్రింద అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం ఉపాధి నిమిత్తం అందజేయబడుతుంది.
- ఈ పథకం క్రింద 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 17,700 కోట్లు కేటాయించడం జరిగింది.

టి - ప్రైడ్
దళిత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సమ్మిళిత అభివృద్ధి మరియు సామర్థ్యాల పెంపుదల ప్రధాన లక్ష్యాలుగా టి ప్రైడ్ పథకం ద్వారా ప్రభుత్వం వివిధ ప్రోత్సాహకాలు అందిస్తోంది.
- సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల స్థాపనకై స్థిర మూలధనం పెట్టుబడిపై 35% సబ్సిడీ
- మహిళాపారిశ్రామిక వేత్తలకు అదనంగా పెట్టుబడిపై 10% సబ్సిడీ
- షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఏర్పాటుచేసే పరిశ్రమలకు పెట్టుబడిపై అదనంగా 5% సబ్సిడీ
- పారిశ్రామిక వాడలు/పారిశ్రామిక పార్కులలో భూమి ధరలపై 50% రిబేటు
- స్టాంప్ డ్యూటి మరియు ట్రాన్స్‌ఫర్ డ్యూటీల 100% రియింబర్స్‌మెంట్
- పారిశ్రామిక వినియోగానికై 25% ల్యాండ్ కన్వర్షన్ చార్జీలు
- ఉత్పత్తి ప్రారంభ తేదీ నుండి 5 సంవత్సరాల వరకు ప్రతి యూనిట్‌కు రూ. 1.50 పైసల చొప్పున విద్యుత్తు చార్జీల రియింబర్స్‌మెంట్
- 5 నుండి 7 సంవత్సరాల వరకు నికర వ్యాట్/సిఎస్‌టి/ఎస్‌జిఎస్‌టిల 100% రియింబర్స్‌మెంట్



గౌ॥ శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, మైనారిటీ, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖామాత్యులు



గౌ॥ శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు
ముఖ్యమంత్రి వర్యులు

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




కేంద్ర మంత్రి పశుపతి కుమార్ నేతృత్వంలో గల లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన భారత రత్న బాబాసాహెబ్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 131వ జయంతి కార్యక్రమంలో డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు, మహిళా నాయకురాలు శ్రీమతి మేకల విజయలక్ష్మి, శ్రీమతి పర్వత సుమిత్రా దేవి, శ్రీమతి మహమ్మద్ సలీమా, శ్రీమతి కందుల ధనలక్ష్మి.








హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి విగ్రహం వద్ద పూలతో నివాళ్లు అర్పిస్తున్న రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ సీనియర్ మహిళా నాయకురాల్లు శ్రీమతి మేకల విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, పర్వత సుమిత్రా దేవి, మహమ్మద్ సలీమా, అరుణాశెట్టి, మున్నా తుడు, అశోక్, రవికుమార్ తదితరులు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన స్నేహా గ్రూప్....









(మొదటి పేజీ తరువాయి)
కురు వృద్ధుడు జెబిరాజు, హైకోర్టు సీనియర్ న్యాయవాది టి.రాజు తదితర బహుజన నాయకులు అతిధులు గా పాల్గొని బహుజన ఉద్యమం తీరుతెన్నులను, బహుజన మీడియా ఆవశ్యకతను, గతంలో జరిగిన బహుజన ఉద్యమాలలో తమ భాగస్వామ్యాన్ని తెలియజేశారు.

**నాలుగవ రోజు విశేషాలు....**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రెటరీ కాకి మాధవ రావు మాట్లాడుతూ...**

కృష్ణా జిల్లా లో తాను జన్మించానని,తన తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు గా పనిచేశారని,వారికెవరికీ విద్యాభ్యాసం లేదని తన తల్లి కోరిక మేరకు తన తండ్రి వారించినా చదువుకున్నానని, ఆరోజుల్లో వివక్ష అధికంగానే ఉండేదన్నారు.కమ్యూనిస్టు భావాలున్న ప్రాంతం నుండి రావడం వలన సామాజిక చైతన్యం అధికంగా ఉందని. తన పూర్తి లక్ష్యం చదువుకోవడం కావడం వలన పుస్తకాల పైనే ధ్యాస ఉండేదన్నారు. ఉద్యోగం లో చేరిన కొత్తలో వరంగల్ లో పనిచేస్తున్న సమయంలో తెలంగాణ లోని వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా పలు చర్యలు తీసుకోవడం వలన తనను నక్సలైట్ కలెక్టర్ అని పత్రికలు సంభోధించాయన్నారు.నాయకులు నేడు అధికారులపై పెత్తనం సాగిస్తున్నారన్నారు.కుల జాడ్యం తప్పని ఆనాడే అంబేద్కర్ చెప్పాడన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు అందరికీ ఒకేలా ఉండాలన్నారు.అంబేద్కర్ లాంటి మహనీయుల గొప్పతనం అప్పటి నాయకుల కు ఇతర దేశాల వారు చెపితే కానీ తెలియలేదని డ్రాఫ్టింగ్ కమిటీ ఘటన ను ఉదహరించారు.బహుజనులకొరకు మీడియా ను ఏర్పాటు చేసిన శివ భాగ్యారావు కు అభినందనలు తెలియజేశారు. బహుజన యువత మొత్తం ఆయనకు అండగా నిలవాలన్నారు.బహుజనులందరూ మాస్టర్ కీ(అంబేద్కర్ టీవి) ఛానల్ లో భాగస్వాములు అవ్వాలని, మాస్టర్ కీ ని అత్యున్నత ఛానల్ గా నిలిపే బాధ్యత బహుజనులదే అన్నారు.

**జెబిరాజు మాట్లాడుతూ...**

తాను అమలాపురం గోదావరి నది ఒడ్డున పుట్టానని తన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కావడం,తన తాత సైతం ఉద్యోగి గా ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోలేదని,కానీ చదువుకునే రోజుల్లో వివక్షను మాత్రం ఎదుర్కొన్నానన్నారు. అంబేద్కర్ తమ ప్రాంతంలో పర్యటించినప్పుడు తన తండ్రి కార్యకర్తగా పనిచేశారని,ఆ ప్రభావం తనపై అధికంగా ఉండేదన్నారు. లా చదువుతున్న రోజుల్లో తాను,బివి రమణయ్య కలిసి అంబేద్కర్ ఆశయాలను ప్రచారం చేశామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో మంచి వక్తగా మారానన్నారు.విద్యార్థి దశలోనే బెంగుళూరు లోని రవీంద్ర కళా క్షేత్రం లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించామన్నారు. అంబేద్కర్ బిసి, ఎస్ సి,ఎస్ టి,మైనారిటీ ల కొరకు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఆయన కృషి వల్లే బిసిల జన గణన జరిగిందన్నారు. బహుజనుల కొరకు మీడియా ను ఏర్పాటు చేసిన శివ భాగ్యారావు ఆదర్శనీయుడన్నారు, ఆయనకు అండగా నిలవాలని బహుజనులకు పిలుపునిచ్చారు.

**హైకోర్టు సీనియర్ న్యాయవాది టి.రాజు మాట్లాడుతూ....**

పద్మశాలి కులానికి చెందిన తాను గజ్వేల్ లో జన్మించానని,తన తండ్రి ఆనాడు గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ గా పనిచేశారని,ఆయన అస్వస్థతకు గురవగా చదువుకోవడం కష్టమయ్యిందని,హైదరాబాద్ లోని బీసీ హాస్టల్ లో చదువుకున్నానని చిన్న తనంలో తమ కుటుంబాన్ని అణచివేయాలని చాలా మంది అగ్ర వర్ణాల వారు ప్రయత్నం చేశారని, అందుకే న్యాయవాది కావాలని దృఢ నిశ్చయము తీసుకుని,తన కుమారున్ని సైతం న్యాయవాది గా చదివించానని తెలిపారు. బహుజనులపై అన్యాయాలపై ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్నామన్నారు.

**గుంజి నరసింహారావు మాట్లాడుతూ....**

నెల్లూరు జిల్లా రైతు కుటుంబానికి చెందిన తాను పొలాల్లో పనిచేసుకుంటూనే చదువుకున్నానని,ఎల్ ఎల్ ఎం పూర్తి చేసిన తాను అంబేద్కర్ భావజాలాన్ని నలువైపులా ప్రచారం చేస్తున్నామన్నారు.పార్స్ ద్వారా అనమానతలు తొలగించేలా పనిచేస్తున్నామన్నారు.రాజ్యాంగం లోని విషయాలు నేటికి గ్రామస్థాయిలో చేరలేదన్నారు. అంబేద్కర్ లక్ష్యమైన సమసమాజ స్థాపన కు కృషి చేస్తానన్నారు.

**వశపాక నర్సింహా మాట్లాడుతూ....**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం తిమ్మరాయపల్లె తన స్వస్థలం అని,ప్రాథమిక విద్య ములుగులో పూర్తి చేశానని,మొదట పి డి ఎస్ యు లో పనిచేసిన తాను డిటెన్షన్ పద్ధతికి వ్యతిరేకంగా పోరాడానని, విద్యను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకించానన్నారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తాను ప్రైవేట్ సంస్థలలో సైతం మొదట ఇక్కడి వారికే ఉద్యోగాలు ఇవ్వాలని పోరాడానని తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం,తెలంగాణ కార్మిక సంఘం వంటి సంస్థలతో కలిసి పనిచేశానన్నారు.

**రామకృష్ణ మాట్లాడుతూ....**

తూర్పుగోదావరి జిల్లాలో రైతు కుటుంబంలో పుట్టిన తన తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేశారని, తాను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రిటైర్ అయ్యానని, విద్యావంతుల కుటుంబం అయినా తమకు వివక్షను ఎదుర్కొన్నామన్నారు.ప్రస్తుతం శివభాగ్యారావు గురుతర బాధ్యత అప్పగించడం తో స్నేహా మాక్స్ లో పనిచేస్తున్నానన్నారు. బహుజనులందరూ మన ఓటు మనవారికే వేసుకుని బహుజన రాజ్యాధికారం కొరకు పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో నేరేళ్ల కోటేశ్వరరావు,ప్రొఫెసర్ శ్యామ్ సుందర్, కోలా జనార్దన్, గుంజి నరసింహారావు ,గంగయ్య, డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, వశపాక నర్సింహ, నేరేళ్ల సత్య నారాయణ, ,కుసుమ భోగరాజు, ఓ.నాగేశ్వరరావు, ప్రకాష్, దేవదాస్ పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి :ఐపీఎల్ టు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో బొంగులూరు గేట్ సమీపంలో క్రీడలు బహుమతులు ప్రధానం ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి హాజరై బహుమతి ప్రధానం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెన్నార్ వ్యవస్థాపకులు మర్రి నిత్య నిరంజన్రెడ్డి గత రోజులనుండి క్రీడలు కొనసాగుతున్న సందర్భంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున బహూకరించడం జరిగినది ఈరోజు మర్రి నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమంలో ఎమ్మెన్నార్ టీం ఆదిభట్ల తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ క్రీడల్లో మొదటి బహుమతి యాచారం మండలం కుర్మిద్ద గ్రామానికి ప్రథమ బహుమతి కైవసం చేసుకోవడం జరిగింది ద్వితీయ బహుమతి ఎంపీ పటేల్ గూడా గ్రామం క్రీడాకారులు కైవసం చేసుకున్నారు ఎమ్మెన్నార్ టీం అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఆసిఫాబాద్ జిల్లా 14 (ప్రజాపాలన, ప్రతినిధి) : రాజ్యాంగ నిర్మాత, దళిత వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఓడ్డేపల్లి గార్డెన్ లో ఏర్పాటుచేసిన అంబేద్కర్131వ వర్ధంతి వేడుకలలో జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప లతో కలిసి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఏ మతానికి, జాతికి చెందిన వ్యక్తి కాదని, సమాజ హితం కొరకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అన్నారు, ఆర్థిక వేత్త గా, న్యాయవాదిగా, గొప్ప సంఘ సంస్కర్త గానే గాక ఆర్థికంగా స్వయం ప్రతిపత్తి కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అంటరానితనం నేరంగా అది గమనించి నట్టు తెలిపారు. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, పిల్లలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, విద్య ఇవ్వాలని తెలిపారు. దళిత బంధు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 177 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దళిత కుటుంబాలు వ్యాపార యూనిట్లను సమర్థంగా నిర్వహించి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ను దనవంతులు చేయడమే దళిత బందు

**ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్**




మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 14, ప్రజాపాలన :దళిత వర్గాల ను దనవంతులను చేయడం కోసమే ప్రభుత్వం దళితబంధు కార్యక్రమం ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్దిదారుల ఆస్తుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట్ల వెంకటేష్ నేత, జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, శాసన మండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ దళిత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత డా?బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. అణగారిన వర్గాలకు ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, కుల వివక్షను రూపుమాపుతూ, దళిత జాతికి ఆర్థిక, సామాజిక మద్దతు అందిస్తూ, దళిత జాతి స్వశక్తితో, ఆత్మగౌరవంతో జీవించాలనే మహా సంకల్పంతో దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. దళితులు అభివృద్ధి వైపు ప్రయాణించాలంటే ఆర్థిక పరిపక్వత చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇదే ఆలోచనలతో దళితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు అందించడం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వ లబ్దిదారుని భాగస్వామ్యంతో శాశ్వత ప్రాతిపదికన “దళిత రక్షణ నిధి” ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే జిల్లాలో నియోజకవర్గానికి 1500 మందిని ఎంపిక చేసి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా లబ్ధి చేకూరిన లబ్ధిదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళిత బంధు పథకం ద్వారా జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల పరిధిలో లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని, లబ్దిదారులకు వచ్చిన పని, నచ్చిన పని తో కూడిన యూనిట్లను ఎంపిక చేసుకోవచ్చని, దళితులు ఉన్నత స్థాయికి ఎదగడంతో పాటు ఆర్థికాభివృద్ధి చెందాలని అన్నారు. మొదటి విడతలో 313 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా 209 మందికి యూనిట్లను పంపిణీ. చేయడం జరుగుతుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# దళితబంధుకు వేళాయే..

(మొదటి పేజీ తరువాయి)
తొలి విడతలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో వంద మంది చొప్పున, చేవెళ్లలో 82మంది, ఎల్బీనగర్‌లో 81, శేరిలింగంపల్లిలో 72మంది, కల్వకుర్తి నియోజకవర్గంలో 62మందిని ఎంపిక చేశారు. శేరిలింగంపల్లి, కల్వకుర్తి, చేవెళ్ల, ఎల్బీనగర్ నియోజకవర్గాలు రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో ఇక్కడ లబ్ధిదారుల సంఖ్య తగ్గింది.మిగతా వారిని మేడ్చల్, వికారాబాద్ జిల్లాల పరిధిలో ఎంపిక చేశారు. ఒకొక్కలబ్ధిదారునికి రూ. 10 లక్షల చొప్పున పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు తమ ఇష్టమున్న వ్యాపారాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు.ముందుగా వారికి అవగాహన కూడా కల్పించారు.

**కావల్సినవి రూ. 70కోట్లు..వచ్చినవి రూ. 35కోట్లే..**

దళితబంధు పథకం జిల్లాలో అమలుకు గాను రూ. 70కోట్లు అవసరం కాగా ఇప్పటివరకు కేవలం రూ. 35కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. వాస్తవానికి మార్చి మొదటివారంలోనే గ్రౌండింగ్ చేయాల్సి ఉన్నా నిధుల లేమితో ఆలస్యమైంది. ఈ మాసంలో పూర్తి స్థాయిలో గ్రౌండింగ్ చేస్తారా అనే గ్యారంటీ లేకుండా పోయింది. మొదటి విడతలో జిల్లాలో కేవలం 50 మంది లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న వాటిని మాత్రమే శుక్రవారం గ్రౌండింగ్ చేయనున్నారు. నెలాఖరు వరకు మిగతా వాటిని గ్రౌండింగ్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం మిగతా సగం నిధులు విడుదల చేస్తేనే అందరూ లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న వాటిని గ్రౌండింగ్ చేసే అవకాశం ఉంటుంది. డైరీకి సంబంధించి ప్రస్తుతం షెడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేశారు. షెడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న తరువాత వర్షాకాలంలో పాడి గేదెలను కొనుగోలు చేసే అవకాశం ఉంది.

**ట్రాక్టర్లు.. కార్లకే ప్రాధాన్యం..**

దళితబంధు పథకంలో భాగంగా ఎక్కువమంది లబ్ధిదారులు ట్రాక్టర్లు, కార్ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో సగానికి పైగా ట్రాక్టర్లు, కార్లను ఎంపిక చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనమిది నియోజకవర్గాల్లో 697మంది లబ్ధిదారుల్లో ఏకంగా 391మంది ట్రాక్టర్లు, కార్లను ఎంపిక చేసుకోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్ల వాడకం పెరిగిపోయింది. వ్యవసాయ పనులకు ఎక్కువగా ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. అందుకే ఎక్కువమంది లబ్ధిదారులు వాటినే ఎంపిక చేసుకున్నారు. ఇతర వ్యాపారాలను కూడా ఎంపిక చేసుకున్నారు. వీటిని 181మంది ఎంపిక చేసుకున్నారు.

# అంబేద్కర్ అందరివాడు: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి: బడుగు బలహీన వర్గాల, దళితుల, అణగారిన ప్రజలకు ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ,అందరివాడని, ఆయన చేసిన సేవలు, రాసిన రచనలు, అందరికీ ఉపయోగ పడుతున్నాయి కాబట్టి, అంబేద్కర్, ఏ ఒక్కడి వాడు కాదని, ప్రపంచంలోని అందరివాడని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.బెల్లంపల్లి పట్టణం లోని " కాంటా" చౌరస్తాలో కాక వెంకట స్వామి తనయులు, గడ్డం వినోదు, వివేక్,లు అందించిన కాంస్య విగ్రహాన్ని, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధ్యక్షుడు మల్లారం చిన్న రాజమ్, అధ్యక్షతన ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గురువారం నాడు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో సామాజిక సమస్యల విషయములో, అప్పుడున్న ప్రభుత్వాలు, చేపడుతున్న, ప్రజా వ్యతిరేక విధానాలకు, వ్యతిరేకంగా, దళిత అణగారిన వర్గాలకు అనుకూలంగా, చట్టాలు ఉండాలని ఎన్నో అవమానాలకు, కష్ట, నష్టాల,ను ఎదుర్కొని 84 శాతం ఉన్న ప్రజల కోసం పోరాటాలు చేశాడని, ఆయన ఆశయాలను కొనసాగించడానికి, ఆయన ఆశయాలను నెరవేర్చి, ముందు తరాలకు చేరవేసేందుకు ,ప్రతి ఒక్కరు చదువుకొని, అంబేద్కర్ అంతటివారు కాకపోయినా సమాజంలో జరుగుతున్న అవకతవకలను హక్కులకోసం, ప్రశ్నించే వారిగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.అంబేద్కర్ విగ్రహ దాత మాజీ మంత్రి గడ్డం వినోద్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలో భాగంగానే మా తండ్రి గారైన జి, వెంకట స్వామి, హైదరాబాదులో అంబేద్కర్ కళాశాలను ప్రారంభించి ఇప్పటివరకు దాదాపు లక్షా 20 వేల మందికి విద్యను అందించామని, ఇప్పటికి కూడా చదువుకునే ఆసక్తిగల వారికి విద్యను అందించడానికి కాకా వెంకటస్వామి ఎడ్యుకేషనల్ సొసైటీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ, అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి, వారి వారి మతాల ఆచారాల ప్రకారం గ్రంధాలు ఉంటాయని, కానీ అంబేద్కర్ రచించిన" రాజ్యాంగం" అనే గ్రంథం ఏ ఒక్కరికోసం కాదని, ఆయన రాసిన గ్రంథాలు, అన్ని మతాల వారికి అన్ని కులాల వారికి, దేశంలోనే కాకుండా, ప్రపంచంలోనే ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతున్నాయని, అందుకే అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి, సింగరేణి సంస్థ జిఎం పర్సనల్, ఏ, ఆనందరావు, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, ఎంపీపీ గుమాస శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం కళ్యాణి, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు సముద్రాల మురళి, రేవెల్లి రాజలింగు, సబ్బని రాజనర్సు, కాసర్ల యాదగిరి, భీమశంకర్, రేవెల్లి విజయ్, కుంబాల రాజేశ్, వివిధ కార్మిక సంఘాల నాయకులు, చిప్ప నరసయ్య, ఏం సూరి బాబు, చిలుముల శంకర్, రేగుంట చంద్రశేఖర్, ఉద్యోగ సంఘాల నాయకులు, అమ్రాజుల రాజేశ్వర్, మిట్టపల్లి మల్లయ్య, ఎల్తూరి శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు బొడ్డు నారాయణ, జి, రాజలింగు, రాము నాయక్, జిలకర వాసు, సముద్రాల లావణ్య , వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, హాజరయ్యారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపాలన (ఏప్రిల్ 14 ) పాలేరు / న్యూస్: బి ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి (మండలం) బోదు లబండ (గ్రామం) లో మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాలనీ యూత్ ప్రెసిడెంట్ దార సందీప్, వైస్ ప్రెసిడెంట్ తెలగ మల్ల వెంకటేష్ ,కాలనీ యూత్ సెక్రటరీ గోనె శ్రీనివాసరావు ,భీమాల విజయ్ కాంత్, తెలగ మల్ల మహేష్, పిల్లలు ఈ కార్యక్రమంలో ఆ మహనీయుని పంచుకున్నారు జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.

## ఘనంగా డా.బీఆర్ అంబేద్కర్ జయంతి 131 వేడుకలు



జన్నారం రూరల్, ఏప్రిల్ 14, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో అంబేద్కర్ వేడుకలు మండల ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయా లలో, ప్రభుత్వా ప్రవేట్ పాఠశాలలో, మండల ప్రతి గ్రామ యూత్ సభ్యులు , ప్రజాప్రతినిధులు, మహిళలు, మండల కేంద్రం ప్రతి గ్రామలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహములకు పూలమాలవేసి ఘనంగా 131 జయంతిని జరుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో అంబెద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు. అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబత్వా ప్రవేట్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల వివిధ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు, జిల్లా పదావికారులు, కార్యకర్తలు వివిధ మోర్చాల మండల జిల్లా నాయకులు, మండలంలో వున్న యూత్ అధ్యక్షు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది తీరనా గంగమ్మ తల్లి ఆలయం భూమి పూజా



జన్నారం రూరల్, ఏప్రిల్ 14, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం, కలమడుగు గ్రామం గోదావరి నది తీరనా పుష్కర ఘాట్ వద్ద గంగపుత్రల కులదైవమైన గంగమ్మ తల్లీ ఆలయా నిర్మాణానికి కలమడుగు గ్రామస్థుల మండల గంగపుత్ర కుల పెద్దల అదర్యంలో భూమి ధాత భూమిపూజ చేయడం జరిగిందని ఎల్కుసి వెంకటేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం అయన మాట్లాడుతూ గొప్ప సంకల్పంతో గంగపుత్రుల కులదైవం గంగమ్మతల్లీ ఆలయా నిర్మాణానికి నడుంబిగించినందుకు కలమడుగు గంగపుత్ర సంఘం వారికి నా వంతు సహకారం గంగమ్మతల్లీ ఆలయానికి చేశానని అయన అన్నారు, జన్నారం మండలంలోని గంగపుత్రులు సంఘలా సభ్యులు, మండల ప్రజలు, తమరికి తోచిన విధంగా విరాళాలు చేయగలరని మండల గంగపుత్రులా సంఘం అధ్యక్షులు కల్లేడ నర్సయ్య తెలుపనైనది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండల అధ్యక్షులు కల్లెడ నర్సయ్య, శాఖపురం రాజన్న, క్యాషియర్ సింధుల్ల భూమేష్,మండల గంగపుత్ర పెద్దలు కల్లెడ భూమయ్య , కార్యవర్గం సభ్యులు మరియు గ్రామ సభ్యులు పల్లికొండ గంగన్న.రాజన్న. లచ్చన్న. నర్సయ్య. హరీష్. నరేష్. లక్ష్మణ. వినోద్. రాకేష్. చిట్యాల లచ్చన్న రాజేష్, నర్సయ్య. కల్లెడ భీమయ్య,తిరుమల అంజ గౌడ్ . జక్కుల రాజన్న. అయ్యోరి రాజేశం. గట్టు మల్లేష్. గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబెడ్కర్ ఏ ఒక్క వర్గానికి సొంతం కాదు.. ఆయన అందరివాడు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఏప్రిల్ 14:రాజ్యాంగానికి ప్రతిరూపం భారత రత్న డాక్టర్, బాబాసాహెబ్ అంబేద్కర్ 131 వ జయంతిని అంబెద్కర్, కొడంగల్ యువజన సంఘం అధ్యక్షులు జగన్, డీఎంసీ సభ్యుడు దస్తప్ప,న్యాయవాది రాములు,శేఖర్, శౌషన్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు,కౌన్సర్స్ కృష్ణం రాజు మధుసూదన్ యాదవ్, కొడంగల్ గ్రామ పెద్దలు,బహుజన నాయకులు,వివిధ సంఘాల నాయకులు ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు,కేక్కటింగ్చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఒక పండుగలా చూడ ముచ్చటగా సంబరాలు జరుపుకున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో లోభారత రాజ్యాంగ నిర్మాత ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిరఏప్రిల్ 14 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్నికి పువ్వులు దండ వేసి నివాళి అర్పించిన బీజేపీ నాయకులు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , భారత రాజ్యాంగ నిర్మాతగా, మొదటి భారత న్యాయ శాఖ మంత్రిగా, బడుగు బలహీన వర్గాలకు, ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదుగుదలకు కృషి చేసిన మహానుభావుడు డాక్టర్అంబేద్కర్ ని, అలాగే ప్రతిష్టమైన రాజ్యాంగాన్ని అందించి భారత్ దేశాన్ని ప్రపంచంలో శక్తిమాంతమైన దేశం గా నిల్పిన మహోన్నతమైన వ్యక్తి గా ప్రపంచ మేధావిగా కీర్తించబడుతున్న మహా శక్తి %ణతీ దీ=% అంబేద్కర్ ఘనమైన నివాళి అందిస్తున్న బీజేపీ పట్టణ కమిటీ,ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, రూరల్ మండల ఇంచార్జి, రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, యువమోర్చ జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం, బీజేపీ సీనియర్ నాయకులు,%ణజఅ% సోమేశ్వరావు,కొనా నరసింహారావు,రామయోగేశ్వరావు,కనపర్తి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి, పగడాల నాగేంద్రబాబు, %వీం% గౌస్, దోర్నాల రవీంద్ర తదితరులు పాల్గున్నారు.

## బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను అందరు ఆచరించాలి

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 14, ప్రజాపాలన :భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థిక శాస్త్రవేత్త, దళిత వర్గాల ఆశాజ్యోతి డా? భీంరావు రాంజీ అంబేద్కర్ ఆశయాలను అందరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన డా? బి.ఆర్.అంబేద్కర్ 131వ జయంతి ఉత్సవాలలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రావడానికి ముందు రాజుల పరిపాలన ఉండేదని, బ్రిటీష్ ప్రభుత్వం వచ్చిన వెళ్ళిన తరువాత దేశాన్ని పరిపాలించడానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించి స్వేచ్ఛ, సౌభ్రాభృత్వం కలిగిన ప్రజాస్వామ్యాన్ని అమలు చేయడంలో డా? బి.ఆర్. అంబేద్కర్ కృషి ఎంతో ఉందని అన్నారు., సమాజంలో మార్పు మనతోనే ప్రారంభం కావాలని, అందరం సమానమేనని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం అహర్నిశలు పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. రవీందర్రెడ్డి, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైసచైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాటం రాజేష్, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేష్, ఎం.ఆర్.పి.ఎస్. నాయకుడు గొడిశెల దశరథం, దళిత సంఘ నాయకులు భూమయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు



బెల్లంపల్లి ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి: బాబా సాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి కార్యక్రమాన్ని, బెల్లంపల్లి పట్టణంలోని, వివిధ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల నాయకులు, గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి ఖని గని మీద ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, అంబేద్కర్ జెండాను ఎగురవేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అధ్యక్షుడు, ఆవుల రవి కిరణ్, బడి కల రమేష్, గని అధికారులు, అనధికారులు, కార్మికులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్తానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాఘువ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, రక్తాన్ని సేకరించారు.స్థానిక బిజెపి పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కొయ్యల ఏమాజీ, రాజు లాల్ యాదవ్,ల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ తెరాస మైనార్టీ సెల్ విభాగం నాయకులు సాజిద్-వాజిద్, ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సి ఐ టి యు, కెవిపిఎస్, డి వై ఎఫ్ ఐ, ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నాగరాజు గోపాల్, ఎ.రమణ, గురజాల సర్పంచ్ తిరుపతి, ఎస్కే యాకూబు, గొడిశెల చంద్రమౌళి, వెంకటేష్, ఎస్, ప్రభాకర్, ఈర్ల రాజమౌళి, తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాలమహానాడు నాయకులు కుంభాల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో స్థానిక టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం,రాజు చేతుల మీదుగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆసాధి మధు, బండి ప్రసాదు, మద్దెల గోపికృష్ణ, శ్రీనివాస్, సుంకిత సమ్మయ్య, బి, శ్రీధర్, శేఖర్, పీ, చక్రధర్ దాసరి శ్రీనివాస్, దాసరి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ టి పి, నాయకులు కాశీ సతీష్ ఆధ్వర్యంలో స్థానిక బోయపల్లె బోర్డు వద్ద ఉన్న," సేవా జ్యోతి" అనాధ శరణాలయంలో అనాధ పిల్లలకు నిత్యవసర వస్తువులు, అన్నదానం, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాతరి కిరణ్, రమాదేవి, తులసి, రాజేశ్వరి , అనూష, ముస్లిం మైనార్టీ నాయకురాలు రహీమున్నీసా, తదితరులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

పాలేరు ఏప్రిల్ 14 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి మండలం మండ్రజుపల్లి గ్రామంలో డా,,బి.ఆర్. అంబేద్కర్, జయంతి ఉత్సవాలో పాల్గొని వారి విగ్రహం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, మాట్లాడుతూ ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్,అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఏమన్నాడంటే దేశం అభివృద్ధి చెందటం అంటే అద్దాలమేడలు రంగుల గోడలు కాదు. ప్రతి పౌరుడు నైతికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అన్నడుమహనుభవుడు అందుకే ఈ రోజు మనందరం ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఆయనకు ఘనంగా నివాళులు అర్పించు కుందాం.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, ఖమ్మం సి డి సి చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్, మండ్రజుపల్లి సర్పంచ్ నెల్లూరి అనురాధ, అవిటి వీరబాబు, గంజికుంట్ల కృష్ణయ్య, చిలకబత్తిని వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు



ప్రజాపాలన (ఏప్రిల్ 14) శేరిలింగంపల్లి న్యూస్:డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ మసీద్ బండ విలేజిలో వార్డు మెంబర్ కోడిచెర్ల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీపి జి.వెంకటేశ్వర్లు. ఎస్ఐ రాధిక. ఎస్ఐ నాగిరెడ్డి, తెరాస పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ మరియు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కె ప్రేమ్ కుమార్. కె గోపాల్. ఆర్. బాల్. కే వినోద్ .ఆర్. ప్రశాంత్ .కె .మహేష్. పి. సుదర్శన్. పి .సతీష్. పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శ్రీ మతి బట్ట పోతుల లాలితా రాణి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పాలేరు ఏప్రిల్ 11 ప్రజాపాలన ప్రతినిధి :ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 131వ జయంతిని పురస్కరించుకుని 59 వ డివిజన్ దానవాయిగూడెం నందు కార్పొరేట ర్ బట్ట పోతుల లలితా రాణి ఆధ్వ ర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరికి రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో సమన్యాయం ఉండాలని ఈ రోజు దళిత,బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనీయుడు రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాఎఎ బి.ఆర్.అంబేద్కర్ గారు అని కొనియాడరు, ఈ కార్యక్రమంలో లో డివిజన్ అధ్యక్షులు నల్లూరు మధు బాబు గారు ,కార్యదర్శి గంగి సర్ప కొండలు, కోలా సత్యనారాయణ ,బత్తుల ఉపేందర్ కృష్ణ గౌడ్ , మేరే వెంకన్న, వేముల రమేష్ యస్,కె జైరాబి, బండి కృష్ణ కుమారి, మారపాక కరుణాకర్ పప్పుల సీతారాములు,గడ్డం భాను,దుద్దెల సురేష్,పసాలది నరేష్,తెల్లురి సునీల్,మిట్టగడపల మహేష్,గూడూరు ఉమేష్, పగిడీపల్లి అంజి, పిచ్చయ్య మేస్త్రి,సందు పట్ల సురేష్ గుగులోతు అశోక్, బాలు, మారపక విజయ,యనిక మాధవరావు,మేకల శ్రీను, బైరు వెంకన్న పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ద , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 15, ఏప్రిల్ 2022

## మలి అంబేడ్కరిజమే మేలు!

అంబేద్కర్ ఆచరణాత్మక వాది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశాన్ని ఒక జాతిగా సంఘటితమవడాన్ని అడ్డుకుంటున్న కుల అణచివేత సమస్యను జాతీయ రాజకీయ ఎజెండా మీదకు తీసుకురావడంపైనే ఆయన కృషి కేంద్రీకృతమైంది. ఈ దశలో అంబేద్కర్ చేసిన కృషిని 'తొలి అంబేద్కరిజం'గా పరిగణించాలి. రాజ్యాంగ రచనా సమయంలో అణగారిన సమూహాలు అనుభవిస్తున్న బాధల పునాదిగా, విశ్వమానవ విముక్తి దిశగా ఆయన ఆలోచనలు ప్రవహించాయి. మొత్తం సమాజ విముక్తి మార్గాన్ని సూచిస్తున్న ఈ బోధనలు మలి అంబేద్కరిజంగా నిలిచాయి. తొలి అంబేద్కరిజంలోని శుద్ధ అస్తిత్వ వాద కోణాన్ని మాత్రమే పుణికిపుచ్చుకోవడం వల్ల సమగ్ర సామాజిక విప్లవానికి విఘాతం కలుగుతుందన్న విషయాన్ని గ్రహించాల్సిన తరుణమిది. అంబేద్కర్ ఆలోచనలు, కృషిని గతం లో కంటే భిన్నంగా ప్రజాపోరాట శక్తులూ, పాలక శక్తులూ గుర్తిస్తుండటం చూస్తున్నాం. గతంలో చాలాకాలం పాటు అంబేద్కర్‌ను ఏ మాత్రమూ గుర్తించని సామాజిక శక్తులు 1980 ల నుంచి హఠాత్తుగా ఆయనను ఆరాధించడంలోని ఔచిత్యం ఏమిటి? ప్రపంచ వ్యాప్త సామాజిక ఆర్థిక సంక్షోభం ప్రారంభంబీ సోషలిజం సహా సకల సైద్ధాంతిక భావజాలాల్లో సంక్షోభంబీ సామాజిక చైతన్య కేంద్రాల విస్ఫోటనం జరిగి... అస్తిత్వ ఉద్యమాలు, అస్తిత్వ సిద్ధాంతాలు అనే సరికొత్త కేంద్రాల చుట్టూ సమీకృతమయ్యేందుకు శకలాలుగా మారడం వంటి పరిణామాలు సంభవించాయి. ఈ సామాజిక నేపథ్యంలో ప్రబలంగా ముందుకొచ్చిన కుల అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతగా అంబేద్కర్, ఆయన సిద్ధాంతాలు నిలిచాయి. ఈ నూతన ఒరవడి నుంచి లబ్ధి పొందేందుకు పాలక వర్గాలు సైతం అంబేద్కర్‌ను తలకెత్తుకుంటున్నాయి. అయితే సమకాలీన సమాజంలోని ప్రగతిశీల శక్తులూ, అంబేద్కర్‌వాదులూ అంబేద్కర్ మూల తాత్వికతను గ్రహించడంలో విఫలమై... తమ తమ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యాఖ్యానిస్తున్నారు. అంబేద్కర్ అనగానే దళిత సామాజిక సమూహాలకు ప్రాతినిధ్యం వహించే లేదా వారి నుంచి ఉద్భవించిన జాతీయ నాయకుడుగా పలువురు భావిస్తారు. ఆయనలో ఈ రెండు ఛాయలు ఉన్నమాట నిజమే. బ్రిటిష్ వలస పాలన కాలంలో ప్రధానంగా ఆయన అణగారిన దళిత, అస్పృశ్య ప్రజానీకం పరిస్థితులు, సామాజిక అణచివేత, వివక్ష తదితర ముఖ్యమైన సమస్యల పరిష్కారం కోసం అటు బ్రిటిష్ ప్రభుత్వంతోనూబీ ఇటు స్వాతంత్రోద్యమకారులు, దేశీయ అగ్రకుల పెత్తందార్ల తోనూ సైద్ధాంతిక భావజాల పరంగా, భౌతికంగా ద్విముఖ పోరాటాలు చేయవలసి వచ్చింది. సమకాలీన సామాజిక వాస్తవికతకు అనుగుణంగా ఆయన వ్యవహరించారు. అందులో భాగంగా కమ్యూనిస్టు/కార్మికోద్యమాల్లో కులం పాత్ర, వర్గపోరాటంలో (ప్రత్యామ్నాయంగా కాదు) కుల నిర్మూలన పోరాటానికున్న విశిష్ట స్థానం వగైరా అంశాలపై కమ్యూనిస్టులతోనూ తనదైన శైలిలో ఆయన ఘర్షణ పడటం సరైనదే. దాంతో ఆ కాలమంతా ఆయన కృషి దేశాన్ని ఒక జాతిగా సంఘటితమవడాన్ని అడ్డుకుంటున్న కుల అణచివేత సమస్యను జాతీయ రాజకీయ ఎజెండా మీదకు తీసుకురావడంపైనే కేంద్రీకృతమైంది. ఈ దశలో అంబేద్కర్ చేసిన సైద్ధాంతిక, రాజకీయ కృషిని తొలి అంబేద్కరిజంగా పరిగణించాలి. అంబేద్కర్ సుదీర్ఘకాలంగా బౌద్ధాన్ని అధ్యయనం చేస్తున్న నేపథ్యంలోబీ రాజ్యాంగ రచన ప్రభావంతో ఆయన అణగారిన అస్తిత్వాల దృక్పథం పునాదిగా సమగ్ర మానవ విముక్తి మార్గం వైపు అడుగులు వేశారు. 1955లో ఆయన 'భారతీయ బుద్ధ మహాసభ'ను స్థాపించారు. 1956 అక్టోబర్ 14న 22 ప్రమాణాలతో రూపొందిన 'ధర్మ చక్ర ప్రవర్తన' సమావేశంలో లక్షలాది ప్రజల సమక్షంలో కుటుంబ సమేతంగా ఆయన బౌద్ధాన్ని స్వీకరించి 'నవయాన' బౌద్ధాన్ని ప్రతిపాదించారు. రాజ్యాంగ రచనా ప్రక్రియ అంబేద్కర్‌ను సర్వమానవ విముక్తి దృక్పథాన్ని అలవర్చుకునేట్లు చేసింది. 'ధర్మచక్ర ప్రవర్తన దినం' సమావేశంలోని 22 ప్రమాణాల్లో ఏ ఒక్క ప్రమాణం కూడా కుల అణిచివేత పునాదిగా శుద్ధ అగ్రకుల వ్యతిరేకతను, ధిక్కారాన్ని మాత్రమే సూచించేదిగా లేకపోవడమనేది ఆయన దృక్పథంలో వచ్చిన విస్తృతిని తెలియజేస్తుంది. వర్గ పోరాటం, సామాజిక సమానత్వం అనే భావనలతో కూడిన నవయాన బౌద్ధ దృక్పథమే భారత విముక్తి మార్గంగా అంబేద్కర్ బోధించారు. భారతీయ సమాజంలో అణగారిన సమూహాలు అనుభవిస్తున్న బాధల పునాదిగా... విశ్వమానవ విముక్తి దిశగా ఆయన ఆలోచనలు ప్రవహించాయి. దళితులు, బహుజనులు, శ్రామికులు, మహిళలు తదితర అణగారిన ప్రజల దక్పథం పునాదిగా... మొత్తం భారత సమాజ విముక్తి మార్గాన్ని సూచిస్తున్న ఆయన బోధనలు మలి అంబేద్కరిజంగా నిలిచాయి.సామాజిక, వైయక్తిక బాధల నుంచి మానవ విముక్తి మార్గం ఆయనకు బౌద్ధంలో దర్శనమిచ్చింది. ఈ అవగాహనతో ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని ఆయన స్వప్నించారు. 1956 సెప్టెంబర్ 30వ తేదీన 'రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా' (ఆర్పీఐ)ను స్థాపిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. తన జీవితపు చరమదశలో 'ఆర్పీఐ' ద్వారా కమ్యూనిస్టేతర ప్రగతిశీల శక్తులను సమీకరించే పనికి శ్రీకారం చుట్టారు. బౌద్ధం ప్రభావంతో... సామాజిక సమానత్వం, వర్గపోరాటం అనే ద్విముఖ కార్యాచరణ పునాదిగా రాజకీయ పార్టీని నడపాలని ఆయన భావించారు. ఇంతలో ఆయన 1956 డిసెంబర్ 6వ తేదిన మరణించారు. ఆయన మరణానంతరం 1957లో ఆర్పీఐ ఏర్పడింది. అంబేద్కర్ దార్శనిక పరిణామాన్ని సక్రమంగా ఆకళింపు చేసుకోలేని అంబేద్కర్‌వాదులు చీలిపోయారు. అమెరికాలో 'బ్లాక్ పాంథర్స్' తరహాలో మహారాష్ట్రలో కూడా 'దళిత్ పాంథర్స్' ఉద్యమం కుల అత్యాచారాలకు వ్యతిరేకంగా బయలుదేరింది. అయితే అస్తిత్వాన్ని మించి, అణచివేతకు గురవుతున్న వారందరూ దళితులేనని ఈ ఉద్యమం నిర్వచించింది. ఆ తర్వాత 1980%--%90లలో ప్రపంచవ్యాప్తంగా నాల్గవ తరం సాంకేతిక విప్లవ కాలంలో ముందుకొచ్చిన... ఆధునికానంతర వాద దార్శనికత ప్రభావంతో ఏర్పడిన అస్తిత్వ ఉద్యమాల ఒరవడిలో అంబేద్కరిజం దేశ రాజకీయ యవనికపై ప్రబలంగా ముందుకొచ్చింది. ఆ కాలంలో వివిధ సంస్థలూ, వ్యక్తులూ అంబేద్కర్‌వాద లేబుల్‌ను విస్తృతంగా వినియోగిస్తూ ఆయన దార్శనికతను కుల అస్తిత్వానికి సంబంధించినదిగానే (తొలి అంబేద్కరిజం) కుదించి చూసేవారు. మలి అంబేద్కరిజంలోని బౌద్ధ భావజాలం, సమతా వాదం వంటి అంశాలను ఇప్పటికీ వారు అస్సలు పట్టించుకోనేలేదు. బ్రాహ్మణిజం, కేపిటలిజం అనే రెండు రకాల సామాజిక శత్రువులను అంబేద్కర్ గుర్తించారు. పెట్టుబడారీ సామ్రాజ్యవాదం కంటే అగ్రకుల నియంతృత్వానికి (బ్రాహ్మణిజం) మూడు వేల సంవత్సరాల చరిత్ర ఉండటం వల్ల... హిందూ సామ్రాజ్యవాదాన్ని ముందుగా నిర్మూలించాలన్నది అంబేద్కర్ లక్ష్యం. అందుకే ఆయన పోరాటాలన్నీ అగ్రకుల బ్రాహ్మణీయ ఆధిపత్య వ్యతిరేక పోరాటాలే. అయితే మలి అంబేద్కరిజంను ఆయన ప్రతిపాదించిన అనంతరం అతి కొద్ది కాలంలోనే మరణించడం వల్ల... ఆయనలోని పరిణామం వారి తర్వాత తరాలకు ఆచరణాత్మక పద్ధతుల్లో నేర్చుకునేందుకు అవకాశం కలగకపోవడం దురదృష్టకరం.అంబేద్కర్ ఆచరణాత్మక వాది. వివిధ దార్శనికతల కలనేత. పాలకవర్గాలే కాకుండా, అంబేద్కర్ వాదులు, వామపక్షవాదులు సైతం అంబేద్కర్ దార్శనికతను విమర్శనాత్మక, విప్లవాత్మక దార్శనికుడుగా చూడకుండా ఒక దేవునిగా, విగ్రహమాత్రునిగా పూజిస్తున్న వైనం దురదృష్టకరం. మలి అంబేద్కరిజంలోని సమతావాద స్వభావాన్ని ఆకళింపు చేసుకోకుండా, తొలి అంబేద్కరిజంలోని శుద్ధ అస్తిత్వ వాద కోణాన్ని మాత్రమే పుణికిపుచ్చుకోవడం వల్ల సమగ్ర సామాజిక విప్లవానికి విఘాతం కలుగుతుందన్న విషయాన్ని మేధావులు, సామాజిక ఉద్యమశక్తులు సత్వరం గ్రహించాల్సిన తరుణమిది.కొందరు అస్తిత్వ వాద నాయకులు శకల మతవాదమైన కుల అస్తిత్వవాద దృక్పథాలకు పరిమితం కాకుండా సామాజిక సమానత్వం, వర్గ పోరాటం అనే భావనల పునాదిగా రూపొందిన మలి అంబేద్కరిజాన్ని నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం. 'బహుజన హితాయ, బహుజన సుఖాయ' అనే మలి అంబేద్కరిజం వైఖరిని కుల అస్తిత్వ/వామపక్ష ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# రెండేళ్ల అనంత వేదన



నాజీవితంలో ఇటువంటి కోణం ఒకటుందని కూడా తెలియని కోణాన్ని నాకిది పరిచయం చేసింది. ఈ మలుపు గోవాలో మా ఇంటి మీద మేం లేనప్పుడు పోలీసులు దాడి చేసిన రోజున మొదలయింది. కుటుంబం కోసం ఆరోజు నేను బైటికి చూడడానికి ప్రశాంతంగా ఉన్నట్టు కనిపించాను గాని లోలోపల భయానకమైన ఉద్వేగాలు చెలరేగాయి. టివి తెరల మీద నా భర్త చిత్రాలతో, మా ఇంటి చిత్రాలతో వార్తలు హోరెత్తుతుండగా భర్తనూ, పిల్లలనూ ఇంట్లోనే ఉండమని, నేను ముంబాయి నుంచి గోవాకు వెళ్లే విమానం అందుకున్నాను. ఎటువంటి ముందస్తు హెచ్చరికా సమాచారమూ లేకుండా ఒక ఆగంతుకుల గుంపు మా సొంత, వ్యక్తిగత స్థలంలో జొరబడి ఏమి మిగిల్చిపోయారో చూడదలచుకున్నాను. అక్కడ ఫిర్యాదు ఇవ్వడానికి మా న్యాయవాదిని వెంటపెట్టుకుని సమీపంలోని పోలీసు స్టేషన్‌కు వెళ్తున్నంతసేపూ మౌనంగా నాకు నేనే ఒక మాట చెప్పుకుంటూ ఉన్నాను. నేనూ నా భర్తా భయపడవలసిన పనేదీ చేయలేదు, మేం చట్టానికి లోబడి నడిచే పౌరులం. అందువల్ల నా భర్తకు ఏదో ఆపద రానున్నదని భయపడే అవకాశమే లేదు. ఆయన మన సమాజంలోని పీడిత ప్రజల అభ్యున్నతి కోసం విరామమెరుగని కృషి చేస్తూ వచ్చాడు. అయితే అలా మొదటిసారి పోలీసు స్టేషన్‌కు వెళుతున్నప్పుడు, కనుచూపుమేరలో అంతం కనబడని సుదీర్ఘ కష్టభరిత ప్రయాణానికి ప్రారంభం మాత్రమేనని నాకు తెలియలేదు.ఆ ఘటన తర్వాత మా జీవితాలు మేం ఊహించగలిగినదానికన్న ఎక్కువ రకాలుగా మారిపోయాయి. ఆనంద్‌కు తన జీవితంలో ఒక్క క్షణం కూడా వృథాగా గడపడం ఇష్టం లేదు. తను తన పాఠాలను ఎప్పట్లాగే కొనసాగించాడు. విద్యార్థుల అవసరాలను ఎప్పట్లాగే నెరవేర్చాడు. స్పష్టంగా తనను బెదిరించడానికి కొద్ది రోజుల కిందనే అంత పెద్ద ఘటన జరిగితే ఏమీ జరగనట్టుగా తన పని తాను చేసుకుంటూ ఉండిపోయిన ఆనంద్‌ను నేను ఆరాధించాను. తను పోలీసు నిర్బంధంలోకి వెళ్లే చివరి రాత్రి దాకా ఆనంద్ పని చేస్తూనే ఉన్నాడు. మేం పాత రోజుల్లోలాగానే జీవించడానికి ప్రయత్నించినప్పటికీ, మా దినచర్యలోకి కొత్త అంశాలు చేర్చుకోవలసి వచ్చింది. వేం ఇప్పుడు కోర్టు తేదీలను లెక్కపెట్టుకోవలసి వచ్చింది. తన మీద మోపిన దుర్మార్గమైన, తప్పుడు ఆరోపణలను కొట్టివేయాలని ఆనంద్ ఒక కేసు దాఖలు చేశాడు. ఇప్పటివరకూ వచ్చిన చట్టాలన్నిటిలోకీ అత్యంత దారుణమైన, అప్రజాస్వామికమైన యుఎపిఎ చట్టం కింద ఆరోపణలను ఎదుర్కోవడమే చాల అవమానకరమైన విషయం. ఆనంద్ అనే డెబ్బై ఏళ్ల వ్యక్తి, ఒక భర్త, ఒక తండ్రి, ఒక కొడుకు, ఒక కార్పొరేట్ వృత్తి నిపుణుడు, ఒక ప్రొఫెసర్, ఒక కార్యకర్త, ఒక రచయిత, హింసాత్మక తీవ్రవాదుల కోసమని చెప్పి తయారైన చట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

ఇక ఆయన పోలీసు నిర్బంధంలోకి వెళ్లిన 2020 ఏప్రిల్ 14 గురించి నా ఉద్వేగాలను వర్ణించడానికి నాకు మాటలు లేవు. మొట్టమొదట, ఆ రోజంతా ఒక విభ్రాంతిలో గడిచింది. కాని ఆ రోజు మిగిల్చిన జ్ఞాపకం అప్పటి నుంచి ప్రతి ఒక్కరోజూ పునర్జీవిస్తున్నది. నావరకు నాకు, 2020కి ముందు జీవితంలో ఏప్రిల్ 14 అంటే ఒక సంతోష సందర్భం. మా తాత డా. బి.ఆర్. అంబేద్కర్ పుట్టినరోజు. నేను బొంబాయిలో నివసిస్తున్న ఇన్ని సంవత్సరాల్లో, ఆ రోజున చైత్యభూమికి వెళ్లకుండా ఒక్కసారి కూడా లేను. భారత దేశంలోనూ, ప్రపంచమంతటా కోట్లాది మంది జీవితాలను స్పృశించిన ఆ మహానుభావుడి జీవితాన్నీ, విజయాలనూ తలచుకుంటూ అక్కడ కొవ్వొత్తి వెలిగించి, ఆయన విగ్రహం ముందు మోకరిల్లేదాన్ని. ఆ రోజు కూడా అర్ధరాత్రి 12 కొట్టగానే, ఆనంద్ తన తెల్లని కుర్తా పైజామాలో తయారై, ఇద్దరమూ కలిసి రాజగృహ లోపల స్మారక చిహ్నం దగ్గరికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాడు. కొవ్వొత్తి వెలిగించి, అంబేద్కర్ చితాభస్మం ఉన్న కలశం ముందు మోకరిల్లినప్పుడు తన ముఖం మీద ఎల్లప్పుడూ వెలుగుతుండే చిరునవ్వు అలాగే ఉంది. నేనూ ఆ తంతు అంతా సాగించాను గాని కొన్ని గంటల తర్వాత ఏం జరగబోతున్నదో అని నా మనసు ఆందోళన పడుతున్నది.

2020 ఏప్రిల్ 14న జరిగిన ఘటనలు అంతకు ముందరి సంవత్సరాల మధుర జ్ఞాపకాలన్నిటినీ తుడిచేశాయి. ఆ తర్వాత ప్రతి ఏప్రిల్ 14, మామీద విరుచుకుపడిన ఆ మహా వేదనను జ్ఞాపకం చేసేదే. ఆ వేదన మా జీవితాలలో ప్రతి క్షణమూ మేము అనుభవిస్తున్నదే. ఆ రోజు నేను ఆయనను ఎన్ఐఎ కార్యాలయానికి నడిపించుకు వెళ్లాను. కోర్టు ఆదేశాల ప్రకారం అక్కడ ఆయన నిర్బంధంలోకి వెళ్లాడు. లోపలికి నడుస్తున్నప్పుడు కూడా తాను చాల ప్రశాంతంగా ఉన్నాడు. అప్పుడూ ఆయనకు తన గురించి విచారం లేదు. తల్లి గురించి మాత్రం విచారించాడు. చివరి క్షణం వరకూ కూతుళ్లతో మాట్లాడుతూనే ఉన్నాడు. వాళ్లకు ధైర్యం చెప్పాడు. అంతా మంచే జరుగుతుందని చెప్పాడు. మంచి మనుషులుగా, నిజాయితీతో బతకమని చెప్పాడు. వాళ్లు ఏడుస్తుంటే ఓదార్చాడు. నా భర్తకు జరిగిన సుదీర్ఘమైన, ఇంకా కొనసాగుతున్న క్రూరమైన అన్యాయానికి ఆ రోజు జరిగినది కేవలం మొదలు మాత్రమే. నేనూ నా కూతుళ్లూ అనుభవిస్తున్న వేదనకు, నానాటికీ మరింత దుస్సహంగా మారుతున్న వేదనకు అది మొదలు మాత్రమే.

కోవిడ్ 19తో ప్రపంచవ్యాప్తంగానే కనీవినీ ఎరగని మానవతా సంక్షోభం ప్రారంభమైంది. దూరం పాటించాక, లాక్‌డౌన్ విధించాక కూడ, కొత్త కొత్త వైరస్‌లు దేశాన్ని అల్లకల్లోలం చేస్తుంటే, టివి వార్తలు చూడడమే దుర్భరంగా మారింది. దాని మధ్యనే ఆనంద్ జైలులో ఉన్నాడు. ఉండగలిగినవారికన్న మూడు రెట్ల మంది ఎక్కువ ఉన్న కిక్కిరిసిన స్థలంలో ఉన్నాడు. ఆస్త్మా వల్ల మామూలుగానే తనకు ఊపిరి పీల్చడం కష్టమవుతుంది. ఇప్పుడిక కోవిడ్ 19 తనను అంటుకుంటే ఏమవుతుందో అనే ఆలోచనతో నేను వణికిపోయేదాన్ని.కోవిడ్ మహమ్మారి భయంకర రోజుల్లో ప్రియమైనవాళ్ల నుంచి దూరమైన ఖైదీల మానసిక ఆరోగ్యం గురించి ఎవరూ ఆలోచించనేలేదని చెప్పనక్కరలేదు. ప్రియమైనవాళ్లను ములాఖాత్‌లో కలుసుకుంటామనే అతి చిన్న దయను కూడ లాక్‌డౌన్ మా కుటుంబాల నుంచి లాగేసుకుంది. దాని బదులు వాట్సప్ మీద వారానికి పది నిమిషాల వీడియో సంభాషణ అనుమతించారు. నా ఫోన్ రింగ్ చప్పుడు వీలైనంత బిగ్గరగా ఉండేట్టు పెట్టుకున్నాను. వైఫై మోడెమ్ కనెక్టివిటీ సరిగ్గా ఉందా లేదా అని గడియకోసారి చూసేదాన్ని. ఆనంద్‌తో మాట్లాడగలిగే అవకాశాన్ని ఎంతమాత్రం, ఎట్టి పరిస్థితిలోనూ పోగొట్టుకోగూడదని నా ఆదుర్దా. నిజం చెప్పాలంటే, నా రోజులన్నీ కూడ ఎప్పుడొస్తుందో తెలియని ఈ వారానికొక ఫోన్‌కాల్ చుట్టూ తిరుగుతుండేవి. ఆ ఫోన్ సంభాషణ అయిపోగానే వెంటనే కూతుళ్లిద్దరికీ ఫోన్ చేసి ఆయన కబుర్లు చెప్పడం తప్పనిసరి తంతు. ఎందుకంటే ఆయన నేరుగా వాళ్లకు ఫోన్ చెయ్యడానికి వీలులేదు. అతి మామూలు వీడియో కాల్ అనే భాగ్యం, భాగ్యమే అనదలచుకుంటే, అనుభవించడానికి నాకు మాత్రమే హక్కుంది.మహమ్మారి కాస్త తగ్గుముఖం పట్టాక, వారానికొక ములాఖాత్‌లు మళ్లీ మొదలయ్యాయి. ఇది వారానికొకటి, ప్రతిసారీ పది నిమిషాలు. ఇంటి నుంచి ఒక గంట ప్రయాణం చేసి జైలు చేరుతాను. పేరు రాయించుకోవడానికి ఒక పొడవాటి వరుసలో నిలబడతాను. తనను కలవడానికి ఎదురుచూస్తూ ఉంటాను. ఈ నిరీక్షణ రెండు గంటల నుంచి నాలుగు గంటల దాకా కావచ్చు. కనీసం ఆనంద్ రూపం చూస్తాను గదా అని అది భరిస్తాను. దుమ్ము కొట్టుకుపోయిన గాజుతెర అవతలి నుంచి మసకగా తను కనబడతాడు. ఇంటర్ కామ్ ఫోన్‌లో తన మాట వినబడుతుంది. ఇతర ఖైదీలు తమ ప్రియమైనవారితో ఉత్సాహంగా బిగ్గరగా మాట్లాడుతుంటారు. చుట్టూ జైలు సిబ్బంది ఉంటారు. వయసు వల్ల బలహీనమైన మా గొంతుల శక్తిని పూర్తిగా వాడుకోవడానికి ప్రయత్నిస్తాం. వారంలో నేను తనను కలిసే ఆ ఒక్కరోజు కోసం ఆనంద్ కూడ చాల ఆతృతగా ఎదురుచూస్తాడు. ఈ ములాఖాత్‌లలో మేం ఒకరి చేతులు ఒకరం పట్టుకోవడానికి వీలు లేదు. కౌగిలిలోకి తీసుకుని ఓదార్చుకోవడానికి వీలులేదు. మొత్తానికి మేమిద్దరమూ కూడ ఒకరి బాధను మరొకరి ముందు దాచిపెట్టే విద్య, కనీసం ఆ పది నిమిషాల్లో, బాగా నేర్చుకున్నాం. ఆనంద్ జీవితమూ నా జీవితమూ కూడా అర్ధాంతరంగా ఆగిపోయినట్టున్నాయి. నాకు చాలసార్లు ఈ పీడకల నుంచి మేల్కొన్నట్టు అనిపిస్తుంది. టీ తాగుతూ వార్తాపత్రికలు పట్టుకుని మా బాల్కనీలో కూచుని ఉన్నామనిపిస్తుంది. కాని, అయ్యో, గడిచిన ప్రతిరోజూ, మరొక కోర్టు వాయిదాకు దారితీసే ప్రతి కోర్టు వాయిదా రోజూ, మా ప్రస్తుతస్థితిలోని యథాలాపాన్నీ, అన్యాయాన్నీ ఎవరూ అర్థం చేసుకోవడం లేదే అనిపిస్తుంది. బహుశా, వాళ్లెవ్వరూ కూడా ఇది తమకు కూడా జరగవచ్చునని ఇంకా గుర్తించలేదేమో..

# అతడు ఈ యుగం సూర్యుడు

అతడు
సముద్రాన్ని చిలికి వెన్న తీసిన
తల్లి హృదయుడు –
అతడు
మానవతా శిఖరాగ్రాన నిలబడిన
ప్రజ్వలుడు –
అతడు
చీకటి గుండెల నుండి పుట్టిన వెలుగు
సూర్యుడు –
అతడు
అక్షర ప్రపంచానికిచక్రవర్తి –
అతడు
కులం గోడలుకూల్చిన కృషీవలుడు –
అతడు
ఖండాంతరాలు ప్రయాణం చేసిన
అక్షర ధ్యుతి –
అతడు
భారతానికి నూత్న వస్త్రాలు ప్రసాదించిన
నేతగాడు –
అతడు
స్త్రీ విముక్తికి బాటలు వేసిన విముక్తి దాత
–
అతడు
అంటరాని జీవితాలకు ఓ
వెన్నెల –
అతడు
ముళ్ల పొదల్లో మల్లెలు పూయించిన
తోటమాలి –
అతడు
తత్వాన్ని చిలికిప్రశ్నలు సృష్టించిన
సోక్రటీస్ –
అతడు
అంబేద్కరుడు –ఈ యుగం ప్రవక్త –
అతడు
ఖండాల హద్దులనుచెరిపివేసి
ప్రపంచ గమనాన్ని
నిర్దేశించినదార్శనికుడు –
అతడు
రాజ్యాంగానికి,నీతికి కిరీటం –
రాజ్యాంగ సృష్టికర్త –
అతడు
అస్పృశ్యతలో "అ" ను కొట్టివేసిన
వ్యాకరణ కర్త –
అతడు
ఈ యుగం సూర్యుడు –
అతడు
కాటిలో పుర్రెలకు గణాంకాలు కట్టి
మానవ పరిణామ శాస్త్రాన్ని
నిర్మించినవాడు –
అతడు
సింధూ నాగరికత దళితుల సృష్టి అని
నిగ్గు తేల్చిన వాడు –
అతడు
మంటల్లో తగలబడుతున్న సీతను రక్షించి
జీవంపోసిన పునః సృష్టి కర్త –
అతడు
మను స్మృతి నీ దగ్ధం చేసి మానవ శాస్త్రాన్ని
సృష్టించిన బుద్ధుడు –
అతడు
రాముణ్ణి హత్యచేసిన నిర్దోషి –
అతడు
జీవశాస్త్రాల ప్రవర్తకుడు –
అతడు
కృష్ణుని వ్యభిచారానికి శిక్ష వేసినా
న్యాయాధిపతి –
అతడు
పరశురాముణ్ని వధించిన వీరుడు –
అతడు
బౌద్ధ జీవన ప్రభాతుడు –
అతడు
పుట్టినరోజు భారతదేశానికి
మరో సరికొత్త పుట్టినరోజు –
అతడు
అంబేద్కరుడు – ఆత్మీయ నిధి –
తరగని ప్రేమ సన్నిధి –



అతడు
రాజ్యాధికార దిక్సూచి –
అతడు
వ్యక్తిత్వ నిర్మాణ ప్రభాసుడు –
అతని మార్గం
జీవన విముక్తికి రాచబాట –
అతని మార్గంలో పయనిద్దాం –
ప్రపంచ మానవాభ్యుదయం లో
భాగమౌదాం

డా. కత్తి పద్మారావు
9948748812
9849741695.

## ఉచిత శిక్షణ దరఖాస్తు తేదీ పొడిగింపు

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 14 ఏప్రిల్ ప్రజాపాలన : ఉచిత శిక్షణకు ఎస్టీ నిరుద్యోగ యువత నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిఖిల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ ఎస్టీ యువతీ,యువకులు ప్రభుత్వం భర్తీ చేయబోయే పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యేందుకు ఉచిత శిక్షణ అందించ నున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భర్తీ అయ్యే గ్రూప్–1, గ్రూప్–2 మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ఉద్యోగాల కోసం త్వరలో ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయనున్న నేపథ్యంలో జిల్లాలో 100 మంది ఎస్టీ నిరుద్యోగులకు ఉచితంగా సంబంధిత పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిర్ణహించిదని తెలిపారు. గ్రూప్–4 అభ్యర్థులు కనీసం డిగ్రీ ఉత్తీర్ణత పొంది ఉండాలని 18 నుండి 47 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్వహించిన ఉచిత శిక్షణ కేంద్రాలలో శిక్షణ తీసుకొని ఉన్నా, ప్రభుత్వ ఉద్యోగం చేసేవారు,వేరే కోర్సులలో శిక్షణ తీసుకున్నా వారు ఈ శిక్షణకు అనర్హులని పేర్కొన్నారు.అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 11వ తేదీ నుండి 15 తేదీ సాయంత్రం 5 గంటల వరకు పొడిగించ బడింది. అభ్యర్థులు http://studycircle.cgg.gov.in/tstw అనే వెబ్ సైట్ లో తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## ఆలేరు లో అంబేద్కర్ 131వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా 14 ఎప్రిల్ ప్రజాపాలన: ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను ఆలేరు పట్టణంలో నిర్వహించారు.తెలంగాణ ఆల్ పెన్షనర్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ( టిఏపిఆర్.పిఎ) సభ్యులు బాలరాజు గౌడ్ , మరియు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యుటిఎఫ్) సంఘం సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి 131 లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గౌండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలి

**ఇండియా ప్రజా బంధు రాష్ట్ర అధ్యక్షులు తాడెం రాజప్రకాష్**



మంచిర్యాల బ్యూరో, ఎప్రిల్ 14, ప్రజాపాలన: ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలని ఇండియా ప్రజా బంధు రాష్ట్ర అధ్యక్షులు తాడెం రాజప్రకాష్ అన్నారు. గురువారం సందర్భంగా నస్పూర్ లోని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 131వ జయంతి వెడుకలల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకుదశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. అదేవిధంగా ఆయన ఒక ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు,భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ కీర్తించారు. జయంతి సందర్భంగా మహనీయుని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముంజం తిమోతి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కనకం ,. శైలజ ,పెద్దపెల్లి పార్లమెంట్ అధ్యక్షులు సత్య గౌడ్, మంచిర్యాల జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండి. జానీ , మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ హాజి ,మంచిర్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ ,మండల్ ప్రెసిడెంట్ మధుకర్, రామకృష్ణాపూర్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ,మహేందర్ , బానయ్య ,బెజ్జంని సంతోష్, మల్లికార్జున్ అరుణ్,శ్రీధర్, కళ్యాణ్ కలీం సందీప్ తదితరులు పాలుగోన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై అందరం పునరంకితం కావాలి: మండల బిజెపి నాయకులు



బోనకల్, ఏప్రిల్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రము లో బీజేపీ ఆధ్వర్యం లో అంబేత్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బోళ్ల బిక్షపతి మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అనీ.అంటరానితనం కుల వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అనీ,డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై అందరూ పునరంకితమ కావాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు వరి కొనుగోలు విషయంలో ఇది తెలంగాణ రైతుల విజయమని తెలంగాణ రైతుల పక్షాన ఒక భారతీయ జనతా పార్టీ బండి సంజయ్ ఉన్నారని ఈ విజయం భారతీయ జనతా పార్టీ కృషి అన్నారు. వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్‌తోనే కేసీఆర్ మెడలు వంచి వరి కొనుగోలు చేయిస్తామన్నారు. బండి సంజయ్, కెసిఆర్ మెడలు వంచి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధం చేయించారని, రైతులు విజయం పట్ల రైతుకు సన్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు జంపాల రవి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కారంగుల మురళీకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి గంగుల నాగేశ్వరావు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాముడు, మండల ఓబిసి అధ్యక్షులు మరీదు పరశురాముడు, జిల్లా నాయకులు బంధం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీని పాటించండి..ఉత్పాదకతను పెంచండి



వికారాబాద్ బ్యూరో 14 ఏప్రిల్ ప్రజాపాలన : అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని, దానిని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పెనుప్రమాదం సంభవిస్తుందని వికారాబాద్ అగ్నిమాపక కేంద్ర అధికారి ఎన్. వెంకటరమణా రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిచిన్న నిప్పురవ్వను నిర్లక్ష్యం చేసినా ఘోరమైన నష్టాన్ని కలిగించవచ్చని హెచ్చరించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, దేశ సంపద ధ్వంసం అయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాద సమయంలోనే కాకుండా వరదలు, రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలకు సహాయం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రకృతి వైపరీత్యంలో ప్రాణనష్టం జరుగకుండా కాపాడుట మా కర్తవ్యమని భరోసా కల్పించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అగ్నిమాపక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్

**విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 14 ఏప్రిల్ ప్రజాపాలన : నవ భారత నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లతో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అక్షర జ్ఞాన ఆయుధంతో ఏర్పడిన తెలంగాణ రాష్టంలో వారి ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాలకు సంక్షేమ ఫలాలతో గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ లిదళిత బంధులి పథకం ద్వారా భారీ నగదు సహాయాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పరిపాలన చేస్తున్నారన్నారు. తొలి దశ అంబేద్కర్ ఇజంలో కుల రక్కసి పై పోరాడి మలిదశ అంబేద్కర్ ఇజంలో భారత దేశ రూపురేఖలు మార్చి దేశ ప్రామాణికాన్ని తారా స్థాయిలో పెట్టిన దేశ్ కా పిత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్, జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా ఎస్పి కోటిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మేడిపల్లి,ఏప్రిల్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ శాంతి నగర్లో ఉప్పల్ డివిజన్ బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు దువ్వాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్ పేట ధర్మారెడ్డి, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, ఈగ లక్ష్మీనారాయణ, పంజాల శ్రావణ్ గౌడ్, శ్రీధర్ గుప్తా, కొల్లు బాలరాజ్, శ్రీనివాస్ ,ఈగ విఠల్ రావు గొరిగే వెంకటేష్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు .

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ 131 జయంతి వేడుకలు



మధిర ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధిమధిర మున్సిపల్ కార్యాలయంలో గురువారం నాడు ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 131 జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కమిషనర్ రమాదేవి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లత ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు గురించి వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ విజయమ్మ గారు, 2వ వార్డు కౌన్సిలర్ ఇక్బాల్ గారు, 18వ వార్డు కౌన్సిలర్ రజినీ గారు, 19వ వార్డు కౌన్సిలర్ మాధవి గారు, 20వ వార్డు కౌన్సిలర్ రాణి గారు మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 14 ప్రజాపాలన ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ అధిబాట్ల మున్సిపాలిటీ శాఖ అధ్యక్షుడు షిగా వీరాస్వామి గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేత్కర్ జయంతి ఉత్సవాలను మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలన్, చింతపల్లి గేట్, రాందాసుపల్లి, అధిబాట్ల గ్రామాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ పొట్టి రాములుగారు ముఖ్య అతిధిగా విచ్చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్ , జిల్లాగీతసేల్ కన్వీనర్, పండల లక్మిపతి గౌడ్, సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు, డొనికేని ఈశ్వర్ గౌడ్, రుద్ర శంకర్, షిగా ప్రభాకర్, ప్రధానకార్యదర్శి గజ్జల నర్సిహ్మ రెడ్డి, కోరే శివ ,ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమేష్ నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు, కొత్త వెంకటేష్ బిజెవైఎం ఆదక్షులు వినయ్, ఉడుగుల యాదయ్య గౌడ్, కౌశిక ఐలయ్యా ,నోముల రాజు పండల హరి శంకర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 14 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో నీ నెర్రపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల సాయి కిరణ్ గౌడ్ అరుణ్ యాదవ్,వంశీ గౌడ్,సందీప్,రవీందర్ రెడ్డి ,శ్రీకాంత్,నాగరాజు.అందరూ నిరంజన్ రెడ్డి గారి ని ఘనంగా సన్మానించాడమ్ జరిగింది.

## భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు



మేడిపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాపాలన ప్రతినిధి):భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కమిషనర్ రామకృష్ణారావు టీఆర్ఎస్ నాయకులు బండి సతీష్ గౌడ్, పప్పుల అంజిరెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

## మండలంలో పలు శుభ కార్యాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్



బోనకల్, ఏప్రిల్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్నటువంటి శుభకార్యాలకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరయ్యారు. మొదటిగా బ్రాహ్మణపల్లి గ్రామం లో జరుగుతున్నటువంటి గుడిద శ్రీరామ్ వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ముచ్చింతాల వీరయ్య కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆళ్లపాడు గ్రామంలో బుంగ వెంకయ్య కుమారుడు రాంబాబు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 131వ జయంతి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్, కమిషనర్ ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, అనంత రెడ్డి,కౌడే పోచయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘువర్ధన్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,నర్సి రెడ్డి,మున్సిపల్ వార్డు ఆఫీసర్ వెంకటేష్,సాయిరాం పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## సామాజిక కార్యకర్త

ఆరెస్సెస్‌లో ఉత్తరాదివారి ఆధిపత్యం ఉందనిపించేది. మహారాష్ట్ర టోపి మేం కూడా పెట్టుకోవడం, కరీంనగర్‌కు గురూజీ వచ్చినప్పుడు కలెక్టర్ బంగ్లా పక్కన గల వెంకటేశ్వరస్వామి దేవాలయంలో రెండ్రోజులపాటు బైఠక్ జరిగింది. అప్పుడు ఉత్తరాది పద్ధతిలో గోధుమ రొట్టెల భోజనం పెట్టారు. ఆర్.ఎస్.ఎస్‌లో హిందీని బలవంతంగా రుద్దుతున్నారు అనిపించేది. హిందీ ముస్లింల భాష అనే భావన కూడా ఉండేది. సంస్కృతం, హిందీ రుద్దడం ఉత్తరాది వారి ఆధిపత్యంగా భావన కలిగేది. అప్పుడప్పుడు ప్రచారక్‌లతో దీనిపై సంఘర్షించే వాన్ని. వాళ్లు అనుసంధాన భాషగా హిందీ ఆవశ్యకతను వివరిస్తూ ఇంగ్లీషు ప్రాధాన్యతను వ్యతిరేకించే వాళ్లు. వారి వల్ల నాలో ఇంగ్లీషు పట్ల వ్యతిరేకత చాలాకాలం కొనసాగుతూనే వచ్చింది. అందుకు స్కూల్లో ఇంగ్లీషు పట్టుబడక పోవడం కూడా ఒక ప్రధాన కారణమే. ఆర్.ఎస్.ఎస్. ప్రజల సమస్యలను గాని, వారి జీవితాల బాగోగులను గాని పట్టించుకోకపోవడం బాధ కలిగేది. ఆరెస్సెస్ శాఖ నడుస్తున్నప్పుడు పక్కనే వున్న పొలంలో అప్పుడప్పుడు బర్లు పడి మేస్తుండేవి. వాటిని అదిలించాలని వెళ్లినప్పుడు క్రమశిక్షణ పేరిట విమర్శించారు. వాళ్ళయినా ఆ బర్లను పొలంలోంచి తరిమేయలేదు. దాంతో సామాజిక స్పృహ, కనీస బాధ్యత లేని తీరు పట్ల బాధ కలిగింది. కళ్ళెపు విద్యాసాగర్‌జీ, శ్రీధర్‌జీలను ఎన్నిసార్లు కోరినా మా ఇంట్లో ఒకనాడయినా భోజనం చేయలేదు. ఏవో కారణాలు చెప్పి సున్నితంగా నిరాకరించే వాళ్లు. మా పేదరికం పట్ల, మాతిండిపట్ల, మాపట్ల చిన్నచూపు ఉందేమోనని ఎప్పుడూ సందేహం కలుగుతూ ఉండేది. సమానత్వం పేరిటకూడా సంపన్నుల, పురప్రముఖుల స్నేహాలే, వారి సహచర్యమే వీరికి ముఖ్యమేమో... అనిపించేది. 60 రూపాయలు విరాళాలు అడిగి ఇవ్వలేక పోవడం గానీ, అడిగిచూడు అనిగానీ శ్రీధర్‌జీ సూచించక పోవడం ఆవేదన కలిగించింది. శ్రీధర్‌జీ ఆరెస్సెస్‌లో క్రమక్రమంగా రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయిలో వనకల్యాణక్షేత్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. కళ్ళెపు విద్యాసాగర్‌జీ అఖిల భారత కిసాన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. మా పెదనాన్న కొడుకు మిట్టపెల్లి లింబగిరి అన్న హైదరాబాద్‌లో హిమాయత్‌నగర్‌లోని మెట్‌పెల్లి ఖాది బండార్ కార్యాలయంలో మేనేజర్‌గా పని చేసేవాడు. వారింట్లో అప్పుడప్పుడు కలుస్తుండేవారు. లింబగిరి అన్న జీవితాంతం ఆరెస్సెస్ కార్యకర్తగానే కొనసాగాడు. తమ్ముడు గోపాల్ నా ఆరెస్సెస్ పరిచయాలను పురస్కరించుకొని సరస్వతీ విద్యాపీఠంలో ఉపాధ్యాయుడిగా చేరాడు. అలా శ్రీధర్‌జీ, కళ్ళెపు విద్యాసాగర్‌జీ నా గురించి ఎప్పటికప్పుడు నా పరోక్షంలో యోగక్షేమాలు తెలుసుకుంటుండే వారని చెపుతుండే వారు. శ్రీధర్‌జీ నేను చివరిసారిగా 1995లో సికింద్రాబాద్‌లోని పద్మశాలి కళ్యాణమండపంలో కలుసుకున్నాను. లింబగిరి అన్న కూతురు లత – సామల రాజేష్‌ల పెళ్ళిలో కలుసుకోవడం జరిగింది. అనేక విషయాలు మాట్లాడు కున్నాం. గిరిజనులకు స్వంత భాషలు ఉన్నాయి. అన్ని భాషలు నేర్చుకున్నారా? అని అడిగాను. ఆయన నవ్వి సైగలు ఉన్నాయి కదా! సైగలతో మాట్లాడేవాడిని. ఆ సైగలు ఆకలికి పొట్ట చూపడం, మంచినీళ్ళకు చేయి చూపించడం వంటివి గుర్తు చేశాడు. అన్ని భాషలు నేర్చుకోవడం సాధ్యం కాదని అన్నాడు. జిల్లా ప్రచారక్‌గా పని చేసిన శ్రీధర్‌జీకి అఖిలభారత 'వన కళ్యాణ క్షేత్ర కార్యకర్తగా పనిచేస్తున్న శ్రీధర్‌జీకి మధ్య పరిణతి వారి మాటల్లో కనిపించింది. కుటుంబ విషయాలు అనేక సంవత్సరాల ముఖ్య సంఘటనలు కలిసి కలబోసుకున్నాము. ఆత్మీయంగా మాట్లాడుకున్నాము. ఆ తర్వాత రెండు నెలలకు శ్రీధర్‌జీ చనిపోయాడని తెలిసింది. చనిపోయిన శ్రీధర్‌జీ కులం ఏమిటో ఇప్పటికీ తెలియదు. శ్రీధర్‌జీ చనిపోయిన తర్వాత ఆయన గురించి ఒక పత్రిక ప్రత్యేక సంచిక తీయాలనుకున్నప్పుడు ఆనాటి జ్ఞాపకాలు రాసి అందించాను. కళ్లెపు విద్యాసాగర్‌జీ అంచెలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయిలో మంచి కృషి చేశారు. 1993లో అనేకసార్లు కలుసుకుని ఆంధ్ర, తెలంగాణ ప్రత్యేకతల గురించి చర్చించుకున్నాము. కుల వివక్ష ఆంధ్రాలో ఎంత ఘోరంగా ఉంటుందో ఇద్దరి అనుభవాలు కలబోసుకున్నాము. పరిచయమైన పది నిమిషాల్లో కులం తెలుసుకోలేకపోతే ఆంధ్రాలో వారికి తోచదు అని అనేక ఉదాహరణలు చెప్పాడు. ఉయ్యూరు చక్కెర ఫ్యాక్టరీలో రైతుల సమ్మె సందర్భంగా సమ్మెకు నాయకత్వం వహించాలని పెట్టినవారు ఎలా స్వార్థంతో మారిపోయారో వివరించారు. ఆర్.ఎస్.ఎస్.లో చాలా కాలం ఎవరి కులం ఏమిటో తెలియదు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన సంగ్రామం యాత్ర ఎవరి కోసం..?

బోనకల్,ఏప్రిల్ 14 ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఉన్న అన్ని మతాలు, కులాలకు సమానత్వం కల్పించి జాతి నిర్మాణం చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజున మనువాదం పేరిట జాతిని విడగొట్టాలని రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్ కి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర దేశంలో లౌకిక వాదం లేకుండా చేయడానికి, భావా స్వేచ్ఛను హరించడానికి ఫెడరల్ స్ఫూర్తిని విఘాతం కలిగించ డానికి చేస్తున్న యాత్ర గా ఉందని విమర్శించారు. అచ్చే దిన్ తీసుకువస్తానని అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి దేశ ప్రజలకు సచ్చే దిన్‌తీసుకువచ్చాడని బండి సంజయ్ పాదయాత్ర చేస్తే బాగుంటుంది. సామాన్యులపై మోడీ సర్కార్ అనేక భారాలను మోపుతూ సంపన్నులకు 11 లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మాఫీ చేసిందని ప్రజలకు పాదయాత్రలో బండి సంజయ్ కి వివరించే దమ్ము ఉందా అని పాదయాత్ర కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా రణ నినాదం చేస్తుందా, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించకుండా కార్పొరేట్ సంస్థలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచడానికి మోడీ సర్కార్ పరోక్షంగా సహకరిస్తున్న విషయాలను పాదయాత్రలో ప్రజలకు చెబితే పాదయాత్రకు అర్థం ఉంటుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాల నుంచి నల్ల ధనం తీసుకొచ్చే ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని మాయమాటలతో అధికారంలోకి వచ్చి 8 ఏళ్లు అవుతున్నా వీటిని అమలు చేయని మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా పాదయాత్ర చేయాలి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరిట మోడీ సర్కార్ అంబానీ ఆధానీలకు దారాదత్తం చేస్తూ ఉద్యోగుల ఉపాధిని దెబ్బ తీస్తుందనీ, భిన్నత్వంలో ఏకత్వం అయిన భారత దేశంలో భాష, మతం పేరిట విద్వేషాలను సృష్టిస్తున్న మోడీ సర్కార్ ను ప్రశ్నిస్తున్న వారిపై రాజద్రోహం కేసు పెట్టి అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన భావ స్వేచ్ఛను, బ్రతికే హక్కును బిజెపి ప్రభుత్వం హరిస్తుందని ఆన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి ద్రోహం చేసే విధంగా దళిత, గిరిజన బలహీన వర్గాలను వెనుక బడేటట్లుగా చేసి మనువా దాన్ని ముందుకు తీసుకుపోవాలని బండి సంజయ్ చేపట్టిన సంగ్రామ యాత్ర పట్ల లౌకిక, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు, బుద్ధిజీవులు అప్రమత్తంగా ఉండాలనీ, ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల బాధలను చూసి చలించి బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాసమస్యల పరిష్కారం కొరకు పాదయాత్ర చేస్తున్నానని, పాదయాత్రలో ప్రజల



సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం కొరకు ప్రజా ఉద్యమాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచి పరిష్కారానికి కృషి చేస్తాం అని హామీ ఇచ్చినారు.

## పంచాయతీ రాజ్ ఇ.ఎన్.సి కార్యాలయంలో అంజయ్య తాల్క అధ్యక్షతన అంబేద్కర్ 131వ జయంతి వేడుకలు



హైదరాబాద్ 14 ఎప్రిల్ ప్రజాపాలన: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 131 జయంతి వేడుకలను దేశ విదేశాల్లో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. పల్లె పట్నం ఎటుచూసినా వీధి వీధి న నీలం జెండాలతో అంబేద్కర్ ప్రతిమలతో రోడ్లన్ని మెరిసిపోయినాయి. ఇదే సందర్భంలోతెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ యస్సీ, యస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య తాల్క ఆద్వర్యంలో అంబేద్కర్ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ఎర్రమంజిల్ కాలనీ లోని పంచాయతీ రాజ్ ఇంజనీర్ –ఇన్ –చీఫ్ మరియు మిషన్ భగీరథ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలను యస్సీ యస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ప్రతిమకు పూలమాల వేసి నివాళులు అర్పించినఅధ్యక్షులు అంజయ్య తాల్క ప్రధాన కార్యదర్శి కొరమోని బాలచందర్. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అశోక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లుదీపక్, రఘుపతి,కురుమయ్య,రాజ్ కుమార్, దుర్గా ప్రసాద్, అశోక్, హెమంత్ కుమార్. అసిస్టెంట్ ఇంజనీర్ లు యాదగిరి, దయాకరరావు సిబ్బంది తదితరులు పాల్గొని జయంతి వేడుకలను జయప్రదం చేశారు. డాక్టర్.బాబాసాహెబ్ 131 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసి అశోక్ మరియు ఇతర అతిధు లందరికి పేరు పేరునా అసోసియేషన్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిర ఏప్రిల్ 14ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్131వ జయంతిని ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు లిడాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మధిర అంబేద్కర్ సెంటర్ లో గల బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, మరియు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, బి ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత,భారతదేశంతొలి న్యాయ శాఖ మంత్రి, అంటరానితనం పై పోరాటం చేసిన యోధుడు, మహిళల సమానత్వం సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం అందరికి ఓటు హక్కు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరచారు ప్రపంచ మేధావి దిశాలి, రాజకీయవేత్త సంఘసంస్కర్త,ప్రశ్నించు చదువుకో అని చెప్పి భారతదేశ చరిత్రను, కీర్తిని, ప్రపంచదేశాలకు తెలిపిన భారతరత్న మహనీయుని జయంతిని జరుపుకొని భారత పౌరులుగా మనం ఆమేధావికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, రూరల్ మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మైనిడి జగన్ మోహన్ రావు జిల్లా పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు వంగాల రామకోటి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మేడిపల్లి రాణి, ఒకటవ వార్డు కౌన్సిలర్ పగిడిపల్లి విజయ కాసిరావు వేల్పుల కొండ చిరపంగి ఆశీర్వాదం వట్టి కొండ మోహనరావు వీరమచినేని అశోక్ చటారి ముస్లి బాణాల ప్రసాద్ సట్టు వెంకటేశ్వరరావు వనామా వెంకటేశ్వర రావు రత్నకుమారి, మేడ వెంకటేశ్వరరావు, ఎలమంచిలి శివ, అనుమాలు శతీష్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



బోనకల్ ,ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మధిర నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తాళ్లూరి డేవిడ్ , స్టూడెంట్ వింగు నాయకులు వేముల వినయ్ కుమార్ కార్యకర్తల సమక్షంలో వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు తాళ్లూరు డేవిడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమాసమజాన్ని నిర్మించడానికి జీవితకాలం కష్టపడ్డ బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని స్థాపించారనీ, అదేవిధంగా జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ డాక్టర్ అంబేద్కర్ సిద్ధాంతాల ప్రకారం గా పార్టీని స్థాపించి ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ కూడా చేయని విధంగా ఆ మహనీయుల ఆశయాలను అనుగుణంగా జీరో పాలిటిక్స్ తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ బడుగు బలహీన బహుజనులకు కులమతాలకు అతీతంగా పార్టీని ముందుకు తిసుకెళ్తున్న మహానుభావుడు శ్రీ పవన్ కళ్యాణ్ అని ఏదైతే రాజ్యాంగం నిర్మించి భారతదేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అండగా నిలబడిన చట్టాల ప్రకారం గా పార్టీ నడిపిస్తున్నారని అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మధిర ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి లిడాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్‌లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసంగసంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, %వ%కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. నేడు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు లికోన ధని కుమార్మువెంకటేశ్వరరావునియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డిమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్‌లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి మండల %ర్% సెల్ అధ్యక్షుడు లిబాలు నాయక్‌లి ఐ.ఎన్.టి.యు.సి మధిర మండల అధ్యక్షుడు లికోరం పల్లి చంటిలి ఐఎన్టియుసి మండల మహిళా అధ్యక్షురాలు లికోమాకుల రమాలి మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి పట్టణ ఐఎన్టియుసి మహిళా అధ్యక్షురాలు లిమైలవరపు లక్ష్మీ స్వాతిలి లిఓడపల్లి జానకిలి మండల సేవాదళ్ అధ్యక్షుడు లిఆదూరి శ్రీనివాస్‌లి కాంగ్రెస్ నాయకులు లిబాణావత్ వెంకట రమణ నాయక్, కొంగల ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, షేక్ జమీల్ పాషా, జనార్ధన్, అల్లాడి గోపాల్ రావు పాల్గొన్నారు.

## దేశానికే దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర ఏప్రిల్ 14 ప్రజా పాలన ప్రతినిధి పరిధిలో గురువారం నాడు మండల పట్టణ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ అంబేద్కర్ జయంతి వేడుకలు మున్సిపాలిటీలో వాడవాడలా ఘనంగా కమలన్న సైన్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు. అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతి కపోతాన్ని ఎగరవేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. వసంతమ్మ మానసిక వికలాంగుల సేవా సదన్లో అన్నదానం. లిప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టె పంపిణీ. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు కమల అన్న సైన్యం టిఆర్ఎస్యువజనవిభాగం. భారతదేశానికి దార్శనికుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గురువారం మధిర పట్నంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కమల అన్న సైన్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ 131 వ జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా శాంతి కపోతాన్ని ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ రోజుల్లో అంటరానితనాన్ని అస్పృశ్యతను నివారించడానికి, సమసమాజ స్థాపనకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని వారన్నారు నేడు భారతదేశం అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోందని వారన్నారు. భారతదేశంలోని గొప్ప మేధావి అయిన అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ సాధన జరుగుతోందని వారు తెలిపారు. అనంతరం కోసం తమ సేవా సదనం లో కేక్ కటింగ్ అన్నదానం మధిర ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు మున్సిపల్ చైర్మన్ లతా మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు పట్టణ మండల అధ్యక్షులు వార్డు కౌన్సిలర్ కళ్యాణి మాధవి విద్యా లత అప్పారావు భాస్కర్ రెడ్డి వెంకటేశ్వరరావు లక్ష్మి టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

